ఉపాధి హామీకి నిధులు పెంచాలి

- వ్యవసాయ కార్మిక సంఘ నాయకుల డిమాండ్
- బోధన్‌లో ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతి



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బోధన్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు పెంచి, ఏడాదికి 200 రోజులు వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం వారు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డీవో రాజేశ్వర్‌కు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా ప్రతినిధి పడాల శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధుల కోత విధించి వ్యవసాయ కార్మికులకు అన్యాయం చేస్తోందని, ఉపాధి పథకం పని నుంచి దూరం చేస్తోందని ఆరోపించారు. నాయకులు మక్కయ్య, బాలయ్య, గంగయ్య, ప్రభాకర్, సాయిలు, శంకర్, శ్రీనులు పాల్గొన్నారు.

నందిపేట్ మండలకేంద్రంలో..

నందిపేట్(ఆర్మూర్): ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు నిరంతరం పని కల్పించాలని కోరుతూ శనివారం నందిపేట ఎంపీడీఓ నాగవర్ధన్‌కు ప్రజాపంథ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ పథకానికి బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం సరికాదన్నారు. నాయకులు గంగాదర్, సిద్ధి రాములు, కుశన్న, లక్ష్మి పాల్గొన్నారు.



నందిపేట ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న నేతలు



రెంజల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

రెంజల్ మండల కేంద్రంలో..

రెంజల్(బోధన్): కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులను తగ్గించడంపై అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట శనివారం వారు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల ప్రత్యేకాధికారి రాములుకు వినతిపత్రం అందించారు. జిల్లా నాయకుడు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతుందని విమర్శించారు. నాయకులు పార్వతి రాజేశ్వర్, పుట్టి నాగన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఒడ్డెన్న, మిద్దె పెద్దులు, పోశెట్టి, జబ్బార్, గంగాధర్, శ్రీనివాస్, కామన్న తదితరులు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తిచేయించాలి





శ్రీనగర్‌లో 'మన ఊరు-మన బడి' పనులను పరిశీలిస్తున్న అధికారులు.. బోర్గాం గ్రామంలో..

వర్ని: మండలంలో చేపట్టిన 'మన ఊరు-మన బడి' అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ స్థానిక అధికారులకు సూచించారు.మండలంలోని శ్రీనగర్ పాఠశాలలో అభివృద్ధి పనులను ఆయన శనివారం పరిశీలించారు. అధికారులు, ఉపాధ్యాయులు పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంఈఓ శాంతకుమారి శ్రీనగర్ సర్పంచ్ రాజు ఉన్నారు.

రెంజల్(బోధన్): మండలంలోని బోర్గాం,సాటాపూర్ గ్రామాల్లో జరుగుతున్న 'మన ఊరు- మన బడి' పనులను మండల ప్రత్యేకాధికారి రాములు పరిశీలించారు. పనులు నత్తనడకన సాగడంపై అ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలసత్వం వహిస్తే కలెక్టర్ కు నివేదిక పంపుతామన్నారు. ఎంపీడీవో శంకర్, ఎంఈవో గణేశ్‌రావ్, ఎంపీవో గౌస్‌లు ఉన్నారు.

రుద్రూర్: చందూర్‌లోని హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల్లో కొనసాగుతున్న మన ఊరు-మనబడి పనులను బోధన్ డీఎల్‌పీవో గౌసుద్దీన్ పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాల్సిందిగా కాంట్రాక్టర్‌కు సూచించారు. సర్పంచ్ సాయరెడ్డి, ఎంపీడీవో నీలావతి, జీపీ కార్యదర్శి సాయిలు ఉన్నారు.

క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్టీసీలో ప్రయాణించే ప్రయణికులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఆర్మూర్ ఎస్సై శివరాం నాయక్ అన్నారు. ఆర్మూర్ ఆర్టీసీ డిపోలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మర్యాద, సురక్షిత డ్రైవింగ్ కార్యక్రమంలో భాగంగా శనివారం డిపో డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు ట్రాఫిక్ నింబంధనలు పాటిస్తూ వాహనం నడపాలన్నారు. అనంతరం సీనియర్ డ్రైవర్లను సన్మానించారు. డిపో మేనేజర్ కవిత, ఎస్‌డీఐ హైమ్మద్, హెయిర్ బస్ డ్రైవర్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై శివరం నాయక్

క్లుప్తంగా

'కార్పొరేట్ సంస్థల అభివృద్ధి కోసమే బడ్జెట్'



ఆర్మూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థల అభివృద్ధి కోసమన్నట్లుగా ఉందని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ డివిజన్ కార్యదర్శి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కుమార్‌నారయణ భవన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతుల ప్రజలను కేంద్ర బడ్జెట్ పూర్తిగా నిరాశపరించదన్నారు. నాయకులు దేవారం, రాజన్న, ఆకుల గంగారం, అనిల్ కుమార్, దుర్గప్రసాద్, శేఖర్ పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

పెర్కిట్(ఆర్మూర్): ప్రభుత్వం సఫాయి కార్మికుల వేతనాలు పెంచి, ఉద్యోగాలను శాశ్వతం చేయాలని జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు దాసు డిమాండ్ చేశారు. ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో శనివారం ఆయన జీపీ వర్కర్లతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. సఫాయి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జక్రాన్‌పల్లిలో ఆదివారం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు గంగ సాయిలు, పద్మ, సత్యమ్మ, ఎల్లమ్మ, చిట్టిబాబు, భూలక్ష్మీ పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలి



రుద్రూర్: చందూర్ మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సర్పంచ్ కర్లం సాయరెడ్డి అధికారులను కోరారు. గతంలో లబ్ధిదారులకు కేటాయించిన స్థలాన్ని శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ప్లాట్ సరిహద్దులు తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విండో చైర్మన్ ప్యారం అశోక్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్, సర్వేయర్ , జీపి సిబ్బంది ఉన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

ఎడపల్లి(బోధన్): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీ వైద్య సిబ్బంది క్యాన్సర్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. పోషకాహారం, పండ్లు నిత్యం తీసుకోవాలని యోగా చేయాలన్నారు.

పనులను పూర్తిచేయాలి

కోటగిరి: మండల కేంద్రంలోని హైస్కూల్, ప్రైమరీ స్కూల్స్‌లో మన ఊరు- మన బడి పథకం కింద నిర్మిస్తున్న నీటిని నిల్వ చేసే సంప్ హౌజ్‌ల నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయని, వెంటనే పనులు పూర్తిచేయించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆయా పాఠశాలల్లోని సంప్‌హౌజ్ నిర్మాణాలను శనివారం పార్టీ నాయకులు, ఎంపీటీసీ కొట్టం మనోహర్, వహీద్, సుంకిని హన్మంతు పరిశీలించారు. సందర్శించారు. ఎంఈఓ నాగనాథ్, ఎంపీవో మారుతిని తమ వెంట తీసుకొచ్చి పనులపై ఆరాతీశారు. పనులు పూర్తయ్యేలా సదరు కాంట్రాక్టర్‌ను ఆదేశించాలని కోరారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నందిపేట్(ఆర్మూర్): వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో జ్యోత్స్న భవాని సూచించారు. మండలంలోని వెల్మల్ గ్రామ శివారులోని వరిని శనివారం ఆమె క్షేత్ర పరిశీలన చేశారు. ఈసందర్భంగా వరి పిలకదశలో ఉన్నందున కాండం తొలిచే పురుగు ఆశిస్తుందన్నారు. నివారణకు ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 10 కిలోలు, లేదా కార్బో హైడ్రో క్లోరైడ్ 4జీ గుళికలు 8కిలోల వేయాలని లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్‌పీ 2గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.

త్వరలో సింగిల్ బెడ్రూం స్కీం



కోటగిరి: త్వరలో సొంత ఇంటి స్థలంలో సింగిల్ బెడ్రూం నిర్మించుకునే పేద, మధ్య తరగతి ప్రజల కోసం రూ.3లక్షల స్కీంను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని, ఇందుకోసం బడ్జెట్‌లో రూపకల్పన చేయనున్నారని ఉభయ జిల్లాల డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. పోతంగల్ మండలంలోని సోంపూర్ గ్రామంలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, నాగరాజ్‌గౌడ్ దంపతులు నిర్మించుకున్న డబుల్ బెడ్రూం గృహ ప్రవేశ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల ఇళ్ల డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని హర్షం వ్యక్తం చేశారు. నాయకులు వల్లేపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ విఠల్, ఎజాజ్ ఖాన్ పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుపై ముదురుతున్న వివాదం



దీక్షలు చేస్తున్న గౌడ సంఘం నాయకులు

మోర్తాడ్: మండలకేంద్రంలో తెలంగాణ సమర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై వివాదం ముదురుతోంది. గౌడ సంఘం ఆధ్వర్యంలో విగ్రహం ఏర్పాటు చేయగా.. మున్నూరుకాపు సంఘం సభ్యులు, ఇతర కులాల వారు వ్యతిరేకించడంతో వివాదానికి దారి తీసింది. దీంతో శనివారం గ్రామంలో గౌడ సంఘ నాయకులు నిరసన దీక్షలు చేపట్టారు.

గౌడ సంఘం ఆధ్వర్యంలో గతంలో గాంధీ విగ్రహం ఏర్పాటు చేశారు. విగ్రహం శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త విగ్రహం ఏర్పాటు చేయాలని గౌడసంఘం నిర్ణయించింది. గాంధీ విగ్రహంతో పాటు సర్వాయి పాపన్న విగ్రహంను కూడా ప్రతిష్ఠించి రెండు విగ్రహాలను ఒకేసారి ఆవిష్కరించడానికి గౌడ కులస్థులు ఏర్పాట్లు చేస్తున్నారు. పాపన్న విగ్రహం ఏర్పాటుకు గ్రామ పంచా యతీ లేదా ఇతర అధికారుల ద్వారా అనుమతి పొందాలని లేకుంటే విగ్రహం తొలగించాలని మున్నూరుకాపు సంఘం సభ్యులు సూచించారు. అలాగే పాపన్న విగ్రహంను వేరే స్థలంలో ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఇరువర్గాల మధ్య సయోధ్య కుదురకపోవడం, పాపన్న విగ్రహం తొలగించడంతో వివాదం ముదిరిపోతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా సాధన కోసం ప్రారంభించిన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాలను ఏకతాటిపై తీసుకొస్తామని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగారెడ్డి, సీనియర్ న్యాయవాది సంగం అన్నారు. పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 48వ రోజు కొనసాగాయి. విద్యార్థి జేఏసీ, కుల, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 6న దీక్షా శిబిరానికి ప్రొఫెసర్ కోదండరాం రానున్నారు. న్యాయవాదులు హన్మంత్‌రావు, శంకర్, అడ్లూరి శ్రీనివాస్, వీరశైవ లింగాయత్ సమాజ్ సీనియర్ నాయకులు రాజేశ్వర్ పటేల్ పాల్గొన్నారు.



బోధన్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

చట్టాలపై పూర్తి అవగాహన ఉండాలి



బోధన్ పట్టణంలోని కోర్టులో మాట్లాడుతున్న అడిషనల్ పీపీ డాక్టర్ సమ్మయ్య

బోధన్: పోలీసులు చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని బోధన్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్యాసిక్యూటర్ డాక్టర్ సమ్మయ్య సూచించారు. హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మినర్సయ్యల ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని కోర్టులో ఆయన డివిజన్ స్థాయి పోలీసు అధికారులకు చట్టాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి కేసులో సాక్షుల విచారణ, వారి వాంగ్మూలం రికార్డు ఎంతో అవసరమన్నారు. బాలల హక్కులు, చట్టాలు, మహిళ రక్షణ, భద్రత చట్టాలు, వివిధ సెక్షన్లపై అడిషనల్ పబ్లిక్ ప్యాసిక్యూటర్, అసిస్టెంట్ పబ్లిక్ ప్యాసిక్యూటర్ చిద్రాల రాణిలు వివరించారు. ఏసీపీ కిరణ్ కుమార్, సీఐలు శ్రీనివాస్‌రాజు, జానా రెడ్డి, ఎస్‌ఐలు అనిల్ రెడ్డి, సందీప్, నవీన్, రవీందర్, ఏఎస్ఐ రాజు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ కోర్టు ప్రాంగణంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎంకే నరేందర్ డివిజన్‌లోని సీఐ, ఎస్సైలకు శనివారం నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హవరి రమేష్, ఆర్మూర్ డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మైనారిటీల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇవ్వాలి

బోధన్: సమాజంలో పేదరికంతో దుర్భర జీవితాలు గడుపుతున్న మైనార్టీ ప్రజల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సీపీఐ అనుబంధం ఆల్ ఇండియా తంజీమ్ ఎ ఇన్సాఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు షేక్ బాబు అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు హామీగానే మిగిలిపోయిందని తెలిపారు. నాయకులు గౌస్, రఫత్‌బేగ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్దాం

- బీజేపీ శ్రేణులకు పార్టీ ముఖ్య నేతల దిశానిర్దేశం
- పలు మండలాల్లో సమావేశాల నిర్వహణ





మాక్లూర్‌లో మాట్లాడుతున్న బీజేపీ నేత లోక భూపతిరెడ్డి.. పెర్కిట్‌లో మాట్లాడుతున్న పల్లె గంగారెడ్డి

మాక్లూర్: తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని బీజేపీ సీనియర్ నాయకుడు లోక భూపతి రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం పార్టీ మండల అధ్యక్షుడు కాలగడ్డ వినోద్ ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు కంచెట్టి గంగాధర్, గంగోనే సంతోష్, ఆకుల రాజు, పాన్ శ్రీను, స్వర్ణగోపాల్, బాషెట్టి నరేష్, ఎం రాజు, రాజారాం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బూత స్థాయి నుంచి బలోపేతం చేయాలి

పెర్కిట్(ఆర్మూర్): బీజేపీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి పిలుపునిచ్చారు. పెర్కిట్‌లో శనివారం బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి పల్లె గంగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు అప్పాల గణేష్, జెస్సు అనిల్, పాలెపు రాజు, కంచెట్టి గంగాధర్, రాజు పాల్గొన్నారు.

స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేయాలి

కమ్మర్‌పల్లి: బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఫిబ్రవరి 10నుంచి 25వరకు శక్తి కేంద్రాల గ్రామాల్లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని చౌట్‌పల్లిలో శనివారం నిర్వహించిన బీజేపీ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం కోసం 22 మంది సభ్యులకు తగ్గకుండా బూత్ కమిటీలను వేయాలని సూచించారు. నాయకులు కట్ట సంజీవ్‌కుమార్, శ్రీరాముల సుమన్, భూమారెడ్డి, లింగారెడ్డి, రాజ్‌కుమార్, అరుణ్‌కుమార్, సంతోష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

మాఘపౌర్ణమి ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు



బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో ఆదివారం నిర్వహించే మాఘ పౌర్ణమి వేడుకలకు మల్లన్న ఆలయాలు ముస్తాబయ్యాయి. బాల్కొండ, త్వార్‌పేట్, నాగాపూర్, బస్సాపూర్, బోదేపల్లి, ముప్కాల్‌లోని శివ శ్రీనివాసుని ఆలయం, మల్లన్న ఆలయం, మెండోరా మండలంలో దూదిగాం, సోన్‌పేట్, మెండోరాలోని మల్లన్న ఆలయాలు ముస్తాబయ్యాయి. అన్నదాన కార్యాక్రమాలకు వీడీసీ, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

పూర్తికావొస్తున్న ఆలయ పనులు

రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. గత ఆరేళ్లుగా కొనసాగుతున్న పనులు ఎట్టకేలకు పూర్తి కావచ్చాయి. వచ్చే నెల 1, 2, 3 తేదీల్లో ప్రారంభోత్సవం, ఆలయ శిఖర ప్రతిష్ఠాపన, ధ్వజ స్థంభం ప్రతిష్ఠాపనకు ఆలయ కమిటి ఏర్పాట్లు చేస్తోంది.

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టముఖి కోనేరులో ప్రత్యేక పూజలు చేశా రు. అలాగే స్వామివారికి పల్లకీసేవ నిర్వహించారు. నిజామాబాద్ మేయర్ నీతూకిరణ్ కు టుంబ సభ్యులతో కలిసి ఆలయంలో స్వామివారికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆమెను సత్కరించారు.



మల్లన్న జాతరకు ఏర్పాట్లు పూర్తి

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి యానంగుట్ట వద్ద గల ముజీగ మల్లన్న స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వీడీసీ సభ్యులు, కౌన్సిలర్లు శనివారం తెలిపారు. నేడు (ఆదివారం) నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జాతర కోసం విశ్వబ్రాహ్మణ మహిళలు బంతిపూల తొట్లెలను తయారు చేసి సిద్ధంగా ఉంచారు

నూతన కార్యవర్గం..

అర్చక ఉద్యోగుల సంఘం...



బోధన్: పట్టణంలోని మారుతి మందిరం ప్రధాన అర్చకులు ప్రవీణ్ మహారాజ్ రాష్ట్ర దేవాలయాల అర్చక ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారిగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా శనివారం పట్టణంలో ఆయనను బ్రాహ్మణ సేవా సమాజ్ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు సన్మానించారు. సంఘ ప్రతినిధులు కులకర్ణి, దామోదర్ రెడ్డి, కిరణ్ కుమార్. శివకుమార్, మాధప్ప, నవీనప్ప, సంతోష్, సుధాకర్‌లు పాల్గొన్నారు.

టీఎన్‌జీవో ఆర్మూర్ తాలుకా..



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని టీఎన్‌జీవోస్ భవన్‌లో శనివారం టీఎన్‌జీవో ఆర్మూర్ తాలుకా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కార్యక్రమానికి టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాలుకా అధ్యక్షుడిగా ల్యాండ్ సర్వే ఆర్మూర్ డివిజన్ ఇన్‌చార్జీ శికారి రాజు, ఉపాధ్యక్షులుగా ఎండీ ఇక్బాల్, ఎల్ శేఖర్, అశోక్ సింగ్, దేవిదాస్, ఇస్తియాక్ అమ్మద్, జయశీల, ప్రధాన కార్యదర్శి గోవర్ధన స్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శశికాంత్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, కిషన్, వసుదాం, శ్రీదేవి, కోశాధికారి రాజేశ్వర్లు ఎన్నికయ్యారు.

ముగిసిన క్రీడాపోటీలు



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన క్రీడాపోటీలు ముగిశాయి. ఈసందర్భంగా శనివారం కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్, క్రాఫ్ట్ మేళా నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ రంగరత్నం, డీఐఈవో రఘురాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు రుద్రూర్‌కు స్పీకర్ పోచారం రాక

రుద్రూర్: మండల కేంద్రానికి ఆదివారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి రానున్నట్లు బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కన్నెరవి, సోషల్ మీడియా మండల కన్వీనర్ లాల్ మొహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేస్తారన్నారు.

సంక్షిప్తం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

భీమ్‌గల్: మండలంలోని లింగాపూర్, పల్లికొండ, పిప్రి గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలకు శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ చౌట్‌పల్లి రవి పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు నర్సయ్య, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

'టీ ఈట్'లో నలంద విద్యార్థుల ప్రతిభ

పెర్కిట్(ఆర్మూర్): ఇటీవల నిర్వహించిన టాగూర్ ఇంగ్లీష్ ఆప్టిట్యూడ్ టెస్టులో మామిడిపల్లి నలంద హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపల్ సాగర్ శనివారం తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని నియో లిటిల్‌ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 7, 8 తేదీలలో కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి పోటిలో విద్యార్థులు మహేందర్, సిద్దునాయక్ పాల్గొంటారని పాఠశాల కరస్పాండెంట్ అరుణ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.

'లిల్లీపుట్'లో ఫుడ్ ఫెస్టివల్

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి లిల్లిపుట్ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటివద్ద తయారు చేసుకుని వచ్చిన ఆహార పదార్థాలను పాఠశాలలో ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ లిల్లిపుట్ రామకృష్ణ బహుమతులను అందజేశారు.

డైరీ ఆవిష్కరణ



కోటగిరి: పీఆర్టీయూ డైరీని శనివారం పోతంగల్ తహసీల్దార్ రమేష్ ఆవిష్కరించారు. ఎంఈవో నాగనాథ్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల ఆవరణలో మోడల్ పాఠశాల టీచర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో టీఎంఎస్‌టీఏ డైరీని, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. టీఎంఎస్‌టీఏ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని నింపేందుకు పోటీలు

వర్ని: విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు పోటీలను నిర్వహిస్తున్నామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గౌతం పేర్కొన్నారు. వర్ని హైస్కూల్‌లో శనివారం భగత్ సింగ్ మెమోరియల్ క్రీడా పోటీలు నిర్వహించారు. గౌతం మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ప్రిన్సిపాల్ రవికుమార్, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ పాఠశాలలో ఆదివారం చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మధుశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.